# 2022 మార్చి 28-29 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె
# BSNL ఉద్యోగులు ఎందుకు పాల్గొనాలి?

డియర్ కామ్రేడ్స్,

బి.జె.పి అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం. జాతీయ సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, వాటి ఆస్తులను తెగ నమ్మి సొమ్ము చేసుకోవాలనే పాలసీతో ప్రభుత్వరంగ సంస్థలపై దాడిని మొదలు పెట్టింది. ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వరంగ సంస్థల ఆస్తులను దేశంలోని తమ అనుకూల కార్పోరేట్ సంస్థలకు మరియు అంతర్జాతీయ సంస్థలకు దారాదత్తం చేయడానికి చర్యలు మొదలు పెట్టింది. మానిటైజేషన్ ద్వారా ఆస్తులను లీజుకిచ్చి తద్వారా వచ్చిన ఆదాయంతో మౌలిక సదుపాయాలను పునరుద్దరించుకొని, ఆర్ధిక కష్టాల నుండి దేశాన్ని కాపాడుకోవడమే ప్రభుత్వ పాలసీ అని కేంద్ర ఆర్ధికమంత్రి సెలవిచ్చి, ఇప్పుడు వాటి ఆస్తులను స్వాధీనం చేసుకొని, అమ్మటానికి పూనుకున్నది. అందుకొరకు " నేషనల్ లాండ్ మానిటైజేషన్ కార్పోరేషన్"ను ఏర్పాటు చేస్తూ కేంద్ర కేబినెట్ ఇటీవలె నిర్ణయం తీసుకొన్న విషయం మీ అందరికి తెలిసినదే!

అంటే జాతీయ సంపదను దోచుకోవటం అనుకూల ప్రవేట్ కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేయటం, తద్వారా కమీషన్లను దండుకొని, ఎన్నికలలో ఖర్చుచేసి అధికారాన్ని చేజిక్కించుకోవటం బి.జె.పి ప్రభుత్వ విధానంగా గోచరిస్తుంది. అందుకు **BSNL** సంస్థ అతీతంకాదు. టెలికంరంగం ఈనాడు ప్రజల జీవనంలో ఒక తప్పనిసరి భాగంగా మారిపోయింది. ఇందులో పెట్టుబడులను పెట్టి మార్కెట్‌ను ఆక్రమించుకోవటానికి ప్రవేటు కార్పోరేట్ శక్తులు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయి. **BSNL** ను దాని ఆస్తులను "రిలయన్స్ జియో" అంబానికి కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూ, **BSNL** కు ఎలాంటి సహకారం అందించటం లేదనేది అందరు గమనిస్తూ ఉన్నారు.

**BSNL** ను నిర్వీర్యం చేసే భాగంలోనే, సంస్థ నష్టాలతో ఉందని ప్రచారం చేసి ఉద్యోగుల సంఖ్యను తగ్గించటం ద్వారా వేతనాల ఖర్చులు తగ్గించుకొని, లాభాలలోకి తెస్తామని చెప్పి, సంవత్సరకాలం పాటు సమయానికి వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులలో భయాన్ని కల్గించి, ఆకర్షణీయమైన పాకేజిని, కేంద్ర ప్రభుత్వం తన ఖర్చుతో ప్రకటించి **VRS** –19 స్కీమ్‌ను ప్రకటించి, 80వేల మంది ఉద్యోగులను బయటకు పంపిన విషయం తెలిసినదే. **VRS** స్కీము ప్రకటించినపుడు, సంస్థకు 4జి. సర్వీసులను ఇస్తామని, సరైన సమయానికి వేతనాలు చెల్లించబడతాయని, 3వ వేతన సవరణకు అవకాశం కల్పించబడుతుందని తెలియచేసిన ప్రభుత్వ పెద్దలు, ఇప్పుడు అవేవి పట్టించుకోకుండా, సంస్థ ఆస్తులను దోచుకోవటానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. అందులోని భాగంగానే, ఘజియాబాదు **ALTTC** ట్రైనింగు సెంటరు 81 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న **BSNL** ఆస్తి, 6వేల కోట్ల విలువ గల దాన్ని ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకుంది. ఇంకా ముఖ్య నగరాలలో ఉన్న విలువైన భూములు, భవనాలపై కన్నేసి ఉన్నది.

అదే కాకుండా సంస్థలో అన్ని సర్వీసులను అవుట్ సోర్సింగ్ విధానంతో ప్రవేటీకరణకు పూనుకోవటం, రీస్ట్రక్షరింగ్ ఆఫ్ కేడరు విధానంతో ఉద్యోగులు పోస్టులను కుదించటం, ఏకపక్షంగా పోస్టులను రద్దు చేయటం జరుగుతుంది. ఆనాదిగా పోరాటాల ద్వారా సాధించుకొన్న కార్మిక చట్టాలను రద్దుచేసి మొత్తం " నాలుగు" కోడ్‌లను తెచ్చి, ప్రవేటు కార్పోరేట్‌శక్తులకు మేలుచేసే విధంగా చర్యలను కేంద్ర ప్రభుత్వ తీసుకున్నది.

**BSNL ఆస్తులను రక్షించుకోవటం – ఉద్యోగుల హక్కులను కాపాడుకోవటం, 4జి స్పెక్ట్రమ్‌ను పొందడం వారి భవిష్యత్తును నిలుపుకోవటం 3వవేతన సవరణతో పాటుగా ప్రమోషన్లను పదిలపరచుకోరటం ఇపుడు మనందరి విధి.**

అందుకొరకు మరియు కేంద్ర ప్రభుత్వము అమలుచేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణను, ఆస్తుల అమ్మకాన్ని, కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 28,29 రెండు రోజుల సార్వత్రిక సమ్మెలో **BSNL** ఉద్యోగులు సైతం పాల్గొని తమ నిరసనను తెలియ పర్చాల్సిన అవసరత నేడు నెలకొన్నదని ఉద్యోగులందరు గుర్తించాలి. సమ్మెలో పాల్గొంటే ఉద్యోగులకు పోయేది " రెండురోజుల వేతనము" మాత్రమే. అంతకు మించి ఏమీ కాదు. మనకెందుకు రెండు రోజుల జీతం ఎందుకు నష్టపోవాలని ఉద్యోగులు భావించి మౌనం వహిస్తే, తమ ఉనికికే ప్రమాదం వచ్చే పరిస్థితి నెలకొన్నదని గ్రహించాలి.

కాబట్టి ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లోని అన్ని కేడరు **BSNL** ఉద్యోగులు మార్చి 28,29 తేదీలలోని సమ్మెలో విధిగా పాల్గొని, తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

| | |
|---|---|
| ఇట్లు | ఇట్లు |
| కె. అంజయ్య | కె. రమాదేవి |
| సర్కిల్ కార్యదర్శి | సర్కిల్ కార్యదర్శి |
| **NFTE-AP** సర్కిల్ | **BSNL EU - AP** సర్కిల్ |
| విజయవాడ | విజయవాడ |

**Hit back at those who hit the workers and people with their anti-people economic policies**

**March on to**

**Nationwide General Strike**

**28th and 29th March, 2022**